సీహెచ్‌సీగా అప్‌గ్రేడ్ చేయాలి

- పీహెచ్‌సీలో 6 పడకలతో రోగుల అవస్థలు
- కలగానే మిగిలిన 30 పడకల ఆస్పత్రి


మండల కేంద్రంలోని పీహెచ్‌సీ భవనం

దుగ్గొండి : వరంగల్ జిల్లా కేంద్రానికి మారుమూల ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గత 50 ఏళ్ల నుంచి ప్రజలకు సేవలందిస్తోంది. ప్రారంభం నుంచి 6 పడకలతో 24 గంటల ఆస్పత్రిగా నడుస్తుంది. 42 వేల మంది మండల ప్రజలు సేవలు పొందుతుండగా సమీప నల్లబెల్లి మండల పరిధిలోని కొన్ని గ్రామాలకు చెందిన 12 వేల మంది, ఆత్మకూరు మండల పరిధిలోని 8 వేలమంది, సంగెం పరిధిలోని 6 వేల మంది, చెన్నారావుపేట పరిధిలోని 2400 మంది అనధికారికంగా సేవలు పొందుతున్నారు.

కలగానే మిగిలిన 30 పడకల ఆస్పత్రి...

పీహెచ్‌సీని 30 పడకల ఆస్పత్రిగా మార్చుతామని తెలంగాణ స్వరాష్ట్రం సాధించాక అప్పటి పాలకులు 2015లోనే అప్పటి ఎంపీ సీతారాంనాయక్ ఆధ్వర్యంలో వైద్యశాఖాధికారులు పర్యటించి పరిశీలించారు. నేటికి 9 ఏళ్లు గడిచిపోయినా ఫైల్ మాత్రం కదిలింది లేదు. ఆరు పడకలతోనే రోగులు అవస్థలు పడుతున్నారు. నార్మల్ డెలివరీలు అవుతుండటంతో బెడ్‌లు సరిపోక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. 2018 నుంచి తరచూ 30 పడకల ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేస్తామని చెబుతుండటమే తప్ప ఆచరణకు నోచుకోవడం లేదు. తాజాగా నర్సంపేటకు జిల్లా ఆస్పత్రి మంజూరై ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. మెడికల్ కాలేజి సైతం ప్రారంభమైంది. జిల్లా ఆస్పత్రి, బోధనాస్పత్రి అందుబాటులోకి రావడంతో ఇక్కడ నడుస్తున్న ఏరియా ఆస్పత్రిని దుగ్గొండిలోని పీహెచ్‌సీకి తరలించి సేవలందిస్తే మారుమూల నిరుపేదలకు వైద్యం అందే అవకాశం ఏర్పడుతుంది.

జిల్లా కేంద్రానికి 35 కిలోమీటర్లు...
నర్సంపేట ఆస్పత్రికి 25 కిలోమీటర్లు

దుగ్గొండి మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని పలు గ్రామాలకు జిల్లా కేంద్రానికి 35 నుంచి 40 కిలోమీటర్ల దూరంలో ఉండగా నర్సంపేటలో నూతనంగా ఏర్పాటైన జిల్లా ఆస్పత్రికి 25 నుంచి 30 కిలో మీటర్ల దూరం ఉంది. అత్యవసర వైద్యం కోసం దూరం వెళ్లాలంటే మారుమూల పల్లెల నిరుపేదలు ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల గుండెజబ్బులు, జఠిలమైన కాన్పులకు జిల్లా కేంద్రానికి వెళ్తున్న క్రమంలో కొంత మంది రోగులు మార్గ మధ్యలోనే చనిపోయారు. ఏరియా ఆస్పత్రి అందుబాటులో ఉంటే నిరుపేదలకు అండగా ఉంటుందన్నారు. ఏరియా ఆస్పత్రిని దుగ్గొండికి తరలించి, దుగ్గొండి పీహెచ్‌సీని గిర్నిబావి సెంటర్‌కు తరలించడానికి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కృషి చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు

ఏరియా ఆస్పత్రి ఏర్పాటు చేయాలి



దుగ్గొండి జిల్లాలోనే మారుమూల మండలం.. అభివృద్ధికి నోచుకోక పల్లెలు బోసిపోతున్నాయి. ఆర్థికంగా వెనుకబడిన వారు మెరుగైన వైద్యం కోసం పట్టణాలకు వెళ్లలేక పోతూ మృత్యువాత పడుతున్నారు. మా రుమూల కేంద్రంలో ఏరియా ఆసుపత్రిని ఏర్పాటు చేస్తే పేదలకు సౌకర్యంగా ఉంటుంది.
– నరేశ్, ప్రజాసంఘాల నాయకుడు, మైసంపల్లి

గ్రామాల్లో స్వచ్ఛత పాటించాలి


రాయపర్తి: మానవహారం నిర్వహిస్తున్న విద్యార్థులు, అధికారులు

పర్వతగిరి: గ్రామాల్లో స్వచ్ఛత పాటించి స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దాలని ఎంపీడీఓ శంకర్‌నాయక్ సూచించారు. మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ విద్యార్థులకు ఎంపీడీఓ స్వచ్ఛతపై అవగాహన కల్పించి మానవహారం చేపట్టారు. విద్యార్థులతో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పంచాయతీ కార్యదర్శులకు స్వచ్ఛత హీ సేవా 2024 కార్యక్రమ షెడ్యూల్ ప్రకారం చేపట్టాల్సిన కార్యక్రమాలను వివరించారు. కార్యక్రమంలో ఎంపీఓ పాక శ్రీనివాస్, ఎంఎస్ఓ లింగారెడ్డి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, ఏపీఓ సుశీల్‌కుమార్, ఎస్‌బీఎం కో ఆర్డినేటర్ శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

గీసుకొండ: మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. విద్యార్థులు కళాశాల ఆవరణలోని చెత్తను తొలగించడంతో పాటు పరిసరాలను పరిశుభ్రం చేశారు. మేరా యువ భారత్ వలంటీర్ వెల్దండ సురేశ్ భిక్షపతి, ప్రిన్సిపాల్ రమణాకర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

రాయపర్తి: ప్రతీ ఒక్కరు పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించి ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని ఎంపీఓ కూచన ప్రకాష్ అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులతో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాల గురించి ప్రజలను చైతన్య కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మానవహారం నిర్వహించారు. అనంతరం ఎంపీఓ మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని సింగిల్ యూస్ ప్లాస్టిక్‌ను ముఖ్యంగా తగ్గించాలని కోరారు. మండలకేంద్రంతో పాటు మండలంలోని 40 గ్రామాల్లో అవగాహన కల్పించినట్లు తెలిపారు. హెచ్‌ఎం కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

విగ్రహం ఏర్పాటుకు ఎస్‌ఆర్‌ఆర్ చేయూత



రాయపర్తి: మండలంలోని మైలారంలో సర్వాయి సర్దార్ పాపన్నగౌడ్ విగ్రహ ఏర్పాటుకు ఎస్‌ఆర్‌ఆర్ ఇన్ఫ్రా సంస్థల అధినేత పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి రూ.3 లక్షలు విరాళంగా ఇచ్చినట్లు గౌడకులస్తులు తెలిపారు. పాపన్నగౌడ్ విగ్రహాన్ని తన సొంత గ్రామంలో ఏర్పాటు చేయడం అభినందనీయమని గౌడకులస్తులకు అండగా ఉంటానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్, గౌడ సంఘం అధ్యక్షుడు కోల కొంరయ్య, బైరి యాకయ్య, కోల అనిల్, కోల సంపత్, బైరి రమేష్, జనగాం శ్రీను, యాకయ్య, పట్టాపురం భిక్షపతి, కోల నాగరాజు, గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

నేడు అఖిలపక్ష సమావేశం

సంగెం: గ్రామపంచాయతీ ఫొటో ఎలక్ట్రోరోల్స్‌పై మండల స్థాయిలో వివిధ రాజకీయ పార్టీల అధ్యక్ష కార్యదర్శులతో అఖిలపక్ష సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ కాసర్ల రవీందర్ తెలిపారు. గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికలు – 2024ను పురస్కరించుకుని గ్రామపంచాయతీల్లో వార్డుల వారీగా తయారు చేసిన ముసాయిదా ఓటరు జాబితాపై ఈ నెల 19న ఎంపీడీఓ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు సమావేశం ఉంటుందన్నా రు. మండల పరిధిలోని వివిధ పార్టీల అధ్యక్షకార్యదర్శులు హాజరు కావాలని ఎంపీడీఓ కోరారు.

దుగ్గొండి: మండల పరిషత్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల మండల బాధ్యులతో గురువారం సమావేశం నిర్వహించబడుతుందని ఎంపీడీఓ అరుంధతి బుధవారం తెలిపారు. అన్నీ పార్టీల బాధ్యులు హాజరు కావాలని పేర్కొన్నారు.

‘హైడ్రా’తో పేదల ఇళ్లను కూల్చడం సరికాదు


మాట్లాడుతున్న అరుణ్‌నాయక్

రాయపర్తి: హైడ్రా పేరుతో పేదల ఇళ్లను కూల్చడమేనా ప్రజాపాలన అంటే పేద ప్రజల ఇళ్లను రక్షించాలని ఎంసీపీఐ(యూ) జిల్లా కమిటీ సభ్యుడు గుగులోతు అరుణ్‌నాయక్ డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని సన్నూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిరంతరం కష్టపడి పైసాపైసా కూడబెట్టుకొని భూములను కొనుగోలు చేసి నివాసం ఏర్పాటు చేసుకున్న పేదల ఇళ్లను కూల్చొద్దన్నారు. పేదలు నివసిస్తున్న ఇంటి స్థలాలకు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్‌లు ఉన్నా పరిగణలోకి తీసుకోకుండా హైడ్రాపేరుతో ధ్వంసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వాటిని కూల్చితే వారికి రూ.25 లక్షలు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. లేకుంటే ప్రజా ఆందోళనలను చేస్తామన్నారు. సమావేశంలో ఎంసీపీఐ(యూ)నాయకులు కాయిత వెంకన్న, బుర్కా యాకయ్య, గుగులోతు దేవుల, గుగులోతు బాలు, మాన్‌సింగ్, కోటినాయక్ పాల్గొన్నారు.

పంటలకు అందని సాగునీరు


కాల్వలను శుభ్రం చేస్తున్న రైతు కూలీలు

చెన్నారావుపేట: కోపాకుల చెరువు నిండా నీరు ఉన్నా అధికారుల నిర్లక్ష్యంతో పంటలకు నీరందక రైతులు ఇక్కట్లు పడుతున్నారు. ఎవరో వస్తారు..ఏదో చేస్తారు అని ఎదురు చూడకుండా ఎకరాకు రూ.1000 చొప్పున జమచేసి కూలీలతో కాల్వను శుభ్రం చేయించుకుంటున్నారు. సంబంధిత నీటి పారుదల శాఖ అధికారులకు పలుమార్లు తెలిపినా పట్టించుకోవడం లేదని ఆయకట్టు రైతులు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా ఉపాధి పథకంలో భాగంగా కాల్వ పనులు చేపట్టే అవకాశం ఉన్నా ఫీల్డ్ అసిస్టెంట్ పట్టించుకోలేదని బాహాటంగానే చెబుతున్నారు. దీంతో ప్రతి సంవత్సరం ఖరీఫ్‌లో నీటి కోసం ఇబ్బందులు పడుతున్నామని రైతులు జయేందర్ రెడ్డి, నరేందర్, సదయ్య, సంజీవ, నర్సయ్య, వీరస్వామి, కొంరయ్య, భారతయ్య, భాస్కర్, వీరస్వామి, రవీందర్, బాబు, అశోక్ పేర్కొన్నారు.

పరామర్శ

గీసుకొండ: మండల కేంద్రానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు మేకల దాసు(53) అనారోగ్యంతో బుధవారం మృతి చెందాడు. గతంలో కొన్నేళ్ల పాటు ఓ తెలుగు దినపత్రికలో రిపోర్టర్‌గా పని చేసిన దాసు మృతి వార్త తెలుసుకుని మండలంలోని పలు పార్టీలకు చెందిన నాయకులు, అభిమానులు ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కాంగ్రెస్ పరకాల నియోజకవర్గ అధికార ప్రతినిధి చాడ కొమురారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మనపెల్లి శ్రీనివాస్, నాయకులు రమేశ్, భరత్, వెంకటేశ్వర్లు, డీసీసీబీ డైరెక్టర్ రమేశ్, రవి, హరికృష్ణ, మండల ప్రెస్‌క్లబ్ సభ్యులు మృతదేహాన్ని సందర్శించిన బంధువులను పరామర్శించారు.

ప్రైవేట్ ఆస్పత్రిలో వృద్ధురాలి మృతి

కాజీపేట అర్బన్: నగరంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ వృద్ధురాలు మృతి చెందింది. దాంతో బంధువులు ఆందోళనకు దిగిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. మృతురాలి బంధువుల కథనం ప్రకారం వారం రోజుల క్రితం వరంగల్ జిల్లా పర్వతగిరికి చెందిన సుశీల(72) కాలుకు ఇన్‌ఫెక్షన్ సోకడంతో చికిత్స నిమిత్తం నగరంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి కిడ్నీలో రాళ్లు ఉన్నాయని వాటిని తొలగించేందుకు ఆపరేషన్ చేయాలని వైద్యులు సూచించి ఆపరేషన్ చేశారు. రోగికి తీవ్ర రక్తస్రావం అవుతోందని, రక్తం కావాలని కోరగా బ్లడ్ బ్యాంక్ నుంచి మంగళవారం రక్తాన్ని సేకరించి అందజేశారు. కాగా, బుధవారం ఉదయం వృద్ధురాలు చనిపోయిందని బంధువులకు వైద్యులు సమాచారం అందజేశారు. కాగా, ఆస్పత్రిలో సరైన వైద్యం అందించకపోవడంతోనే సుశీల మృతి చెందినట్లు ఆరోపిస్తూ బంధువులు ఆందోళనకు దిగారు. వారితో ఆస్పత్రి యాజమాన్యం చర్చలు జరిపి అనంతరం మృతదేహాన్ని అప్పగించారు.

ఉపసంహరించుకోవాలి

సంగెం: వైద్య విద్యలో స్థానికత నిర్ణయించటానికి రాష్ట్ర ప్రభుత్వం జీఓ నంబర్ 33ని ఉపసంహరించుకోవాలని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు నిమ్మగడ్డ వెంకటేశ్వర్‌రావు డిమాండ్ చేశారు. పేద, మధ్యతరగతి కుటుంబాలను వైద్యవిద్యకు దూరం చేయాలనే కుట్రలో భాగంగానే జీఓ 33ను కొనసాగించాలని సుప్రీంకోర్టును ఆశ్రయించిందని ఆరోపించారు. రాష్ట్రంలో పుట్టి ఇతర రాష్ట్రాల్లో విద్యనభ్యసించిన వారికి స్థానికత వర్తించకుండా ప్రైవేట్ మెడికల్ కళాశాలలకు లబ్ధిచేకూరే విధంగా ఉందని విమర్శించారు. నిరుపేదల కుటుంబాలు తమ పిల్లలను డాక్టర్లుగా చూడాలనుకునే వారి కలలకు గొడ్డలి పెట్టు వంటి నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

సంక్షిప్త సమాచారం

మంత్రులను అడ్డుకుంటాం

దుగ్గొండి: మాజీ సర్పంచ్‌లకు పెండింగ్ బిల్లులు చెల్లించకుండా ప్రభుత్వం అలసత్వం ప్రదర్శిస్తుందని బిల్లులు చెల్లించాలని నిరసనలో భాగంగా నర్సంపేటకు వస్తున్న రాష్ట్ర మంత్రులను అడ్డుకు ని తీరుతామని తిమ్మంపేట మాజీ సర్పంచ్ మోడెం విద్యాసాగర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 12 వేల మంది సర్పంచ్‌లు అప్పుల బాధతో అలమటిస్తున్నారన్నారు. పెండింగ్ బిల్లులు చెల్లించిన తర్వాతనే ఎన్నికలకు వెళ్లాలని లేకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఎగ్‌పఫ్ తిని ఒకరికి అస్వస్థత

వర్ధన్నపేట: ఓ బేకరి షాపులో కొనుగోలు చేసిన ఎగ్‌పఫ్ తిన్న ఓ వ్యక్తి అస్వస్థతకు గురైన సంఘటన పట్టణంలో చోటుచేసుకుంది. ఫిరంగిగడ్డకు చెందిన కడెమంచి ఖాదర్ బుధవారం వర్ధన్నపేటలోని బెంగుళూరు బేకరీలో ఎగ్ పఫ్ కొనుగోలు చేసి ఇంటికి తీసుకెళ్లి కొంత తిన్న తర్వాత బాగాలేకపోవడం గమనించాడు. ఎగ్‌పఫ్‌ను పరిశీలించగా అందులో పాడైపోయి ఉన్నట్లు గుర్తించాడు. ఎగ్‌పఫ్‌ను బేకరి షాపులోని వ్యక్తికి చూపించగా యజమాని నిర్లక్ష్యంగా సమాధానిమిచ్చినట్లు తె లిసింది. ఇంతలోనే ఖాదర్ అస్వస్థతకు గురి కావడంతో వర్ధన్నపేట ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యులు ప్రాథమిక చికిత్స చేశారు. ప్రాణాపాయం ఏమి లేదని వైద్యులు తెలిపారు.

ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు ఏవి...

ఇటీవల హోటళ్లలో, తినుబండారాల షాపుల్లో పాడైపోయిన, గడువు దాటిపోయిన తినుబండారాలు విక్రయిస్తున్నా ఎవరు పట్టించుకునే నాథుడే కరువయ్యారు. వర్ధన్నపేటలో శుభ్రత లేకుండా విక్రయిస్తున్నా ఎవరు పట్టించుకోవడం లేదని విమర్శలు వినవస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు కళ్లు తెరవాలని కోరుతున్నారు.

పేదల ప్రయోజనం ఎరుగని బీజేపీ


మాట్లాడుతున్న వెంకటయ్య

వర్ధన్నపేట : దళిత ఎమ్మెల్యే అయిన కేఆర్ నాగరాజుపై బీజేపీ నాయకులు అనుచిత వాఖ్యలు చేస్తే దళితుల ఆగ్రహానికి గురికాక తప్పదని కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు నరుకుడు వెంకటయ్య హెచ్చరించారు. బుధవారం వర్ధన్నపేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 17న హైదరాబాద్ రాష్ట్రం నిజాం నిరంకుశ రాజరికపు పాలనకు చరమ గీతం పలికి భారత యూనియన్‌లో విలీనం చేయడం జరిగిందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ సెప్టెంబర్ 17ను తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహించాలని నిర్ణయించడం జరిగిందన్నారు. అందులో భాగంగానే మంగళవారం వర్ధన్నపేట క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నాగరాజు జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం జాతీయ గీతం ఆలపించడంతో పాటు రాష్ట్ర గీతాన్ని సైతం ఆలపించారన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలోని అగ్రవర్ణాలకు చెందిన కొందరు నాయకులు ఏకంగా ఎమ్మెల్యేను విమర్శించడం జరిగిందని, తాము ఏదో గుర్తింపు పొందాలనే దుర్బుద్ధితో ఆరోపణలు మానుకోవాలని అన్నారు. నాయకులు సమ్మయ్య, చెరుపెల్లి బాబు, ప్రవీణ్, చంద్రమౌళి, మధుకర్, ఎల్లస్వామి తదితరులు పాల్గొన్నారు.

సామాజిక సేవ ఒక బాధ్యత


దోమతెరలు పంపిణీ చేస్తున్న జక్కి శ్రీకాంత్

వర్ధన్నపేట: కార్పొరేట్ కంపెనీలు సామాజిక సేవ ఒక బాధ్యతగా చేపట్టడం అభినందనీయమని జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్ అన్నారు. బుధవారం మండలంలోని నల్లబెల్లిలో ‘ది ఫర్టిలైజర్ అండ్ కెమికల్స్ ట్రావెన్కోర్ లిమిటెడ్ (ఫ్యాక్ట్) ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రజలకు ఉచితంగా కంపెనీ ప్రతినిధి విష్ణువర్ధన్‌తో కలిసి దోమతెరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలు డెంగీ, చికున్ గున్యా, టైఫాయిడ్ తదితర వ్యాధులతో భయపడుతున్నారన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఫ్యాక్ట్ సంస్థ సామాజిక సేవలో భాగంగా దోమతెరలను ఉచితంగా అందించి వ్యాధుల బారిన పడకుండా కృషి చేయడం జరుగుతుందన్నారు. ఆయుర్వేద ఆస్పత్రి డాక్టర్ శ్రీలత, పల్లె దవాఖాన డాక్టర్ సౌమ్య, యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

గణపతి నిమజ్జనం పూర్తి


ఖానాపురం : లడ్డూ దక్కించుకున్న రూప్‌సింగ్ దంపతులు

దుగ్గొండి: మండలంలోని పలు గ్రామాల్లో వాడ వాడలా ప్రతిష్ఠించిన గణపతి నిమజ్జనం గత మూడు రోజులుగా సాగుతున్నాయి. మండల పరిధిలో 78 చోట్ల భారీ విగ్రహాలు ప్రతిష్ఠించగా తొలిరోజు సోమవారం 60 విగ్రహాలు, మంగళవారం 10 విగ్రహాలు, బుధవారం 8 విగ్రహాలను నిమజ్జనం చేశారు. బుధవారం నాచినపల్లిలోని దళిత సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి శోభాయాత్రలో మహిళలు పాల్గొని కోలాటాలు వేశారు.

రూ. 21కే 15 కిలోల గణపతి లడ్డూ...

మండలంలోని పానకల్‌లో కౌండిన్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద బుధవారం సాయంత్రం లడ్డూ డ్రా తీసి విజేతను ఎంపిక చేశారు. అయితే రూ. 21 చెల్లించి కూపన్ పొందిన తొగర్రాయికి చెందిన చిరు పాల వ్యాపారి మద్దెల స్వామికి విజయం వరించింది. 15 కిలోల లడ్డూ సొంతమైంది.

చెన్నారావుపేట: మండలంలోని పలు గ్రామాలలో కొలువుదీరిన గణపతులు బుధవారం గంగమ్మ చెంతకు చేరుకున్నాయి. జల్లీలో గణపతి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లడ్డూకు వేలం పాటలో రూ. 51 516లకు గండె అన్వేష్ దక్కించుకున్నాడు.

లడ్డూకి రూ.లక్ష వేలం

ఖానాపురం: మండల కేంద్రంలోని టేకులతండాలో ఏర్పాటు చేసిన గణపయ్య వద్ద పెట్టిన ఐదు కిలోల లడ్డూకి పోటాపోటీగా వేలం దక్కింది. మవారం లడ్డూకి వేలం పాట నిర్వహించగా టేకులతండాకు చెందిన బోడ కళమ్మ-ప్‌సింగ్ దంపతులు రూ.1,1016కి దక్కించుకున్నారు.

లడ్డూ వేలం రూ.23,500

నల్లబెల్లి: మండల కేంద్రంలో యువ భారత్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి ఉత్సవాల్లో భాగంగా నిర్వహకులు బుధవారం ఏర్పాటు చేసిన లడ్డూ వేలం పాటలో రూ.23,500 కరీంనగర్‌కు చెందిన ప్రముఖ డాక్టర్ స్వప్న-సురేష్ దంపతులు దక్కించుకున్నారు.

పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు

- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మాధవరెడ్డి


మాట్లాడుతున్న మండల అధ్యక్షుడు మాధవరెడ్డి

సంగెం: పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని ఎంతటివారైనా క్రమశిక్షణ చర్యలు ఉంటాయని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చొల్లేటి మాధవరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన కాట్రపల్లికి చెందిన మందాటి లక్ష్మారెడ్డి, సంగెంకు చెందిన మెట్టుపల్లి ఏలియాను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ జిల్లా పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ఉత్తర్వులు జారీ చేసినట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష్మారెడ్డి, ఏలియాలకు షోకాజ్ నోటీస్ జారీ చేస్తే సరైన సమాధానం ఇవ్వకుండా పార్టీకి నష్టం కలిగే విధంగా పత్రిక సమావేశం నిర్వహించిన విషయాన్ని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి సీరియస్‌గా తీసుకున్నారన్నారు. గ్రామాల్లో గ్రూపులు వీడి అందరూ సమన్వయంతో పనిచేసి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అన్ని సీట్లు గెలుచుకునేలా కృషి చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సమావేశంలో పరకాల అధికార ప్రతినిధి జనగాం రమేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టుపల్లి రమేష్, యూత్ అధ్యక్షుడు ఆగపాటి రాజు, మహిళా అధ్యక్షురాలు బిక్కిరెడ్డి సంధ్య, బ్లాక్ నాయకులు అప్పాల కవిత, నాయకులు గుండేటి రాజు, కిశోర్‌యాదవ్, వెంకటేశ్వర్లు, సాంబయ్య, శ్రీకర్ పాల్గొన్నారు.

‘బిట్స్’లో ఫార్మాకో విజిలెన్స్ వారోత్సవాలు


సమావేశంలో మాట్లాడుతున్న పుట్ట రవి

నర్సంపేట రూరల్ : మండలంలోని లక్నెపల్లి శివారులోని బాలాజీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసీ కళాశాలలో 4వ జాతీయ ఫార్మాకో విజిలెన్స్ వారోత్సవాలను ఐక్యూఏసీ సెల్ ఆధ్వర్యంలో ఫార్మసీ ప్రాక్టీస్ డిపార్ట్‌మెంట్‌లో బుధవారం ప్రారంభించారు. వేడుకలకు ముఖ్యఅతిథులుగా బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎ.రాజేంద్రప్రసాద్‌రెడ్డి, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ పుట్ట రవిలు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. రోగులకు మందులు ఇచ్చిన తర్వాత ఏమైనా ప్రతి కూల ఔషధ ప్రతిచర్యలు జరిగినప్పుడు వెంటనే సంబంధిత అధికారులకు, డాక్టర్లకు ఫార్మాసిస్టులకు నివేదిక అందజేయాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్యాంసుందర్, విభాగాధిపతులు డాక్టర్ మనీష్, రవి, నగేష్, డాక్టర్ సతీష్, పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో హోంగార్డుకు గాయాలు

ఖానాపురం: రోడ్డు ప్రమాదంలో హోంగార్డుకు గాయాలైన సంఘటన మండలంలోని బుధరావుపేటలో బుధవారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. ఖానాపురం పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న హోంగార్డు ఎర్రయ్య విధుల్లో భాగంగా బుధరావుపేటకు వెళ్లాడు. రోడ్డుపై లారీ బ్రేక్‌డౌన్ కాగా ట్రాఫిక్ క్లియర్ చేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు కారు వచ్చి ఢీకొట్టింది. దీంతో హోంగార్డుకు తీవ్ర గాయాలు కావడంతో గమనించిన తోటి సిబ్బంది చికిత్స నిమిత్తం నర్సంపేట ఏరియా ఆస్పత్రికి తరలించారు.

రన్వీత్‌సింగ్ దిష్టిబొమ్మ దహనం


దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

రాయపర్తి: లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీపై బీజేపీ నేత రన్వీత్‌సింగ్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలను ఖండిస్తూ మండల కేంద్రంలోని వరంగల్– ఖమ్మం జాతీయ రహదారిపై బుధవారం కాంగ్రెస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం రన్వీ త్‌సింగ్ దిష్టిబొమ్మను దహనం చేసినట్లు తొర్రూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోతు హామ్యానాయక్, మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా, మండల, యూత్, గ్రామపార్టీ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

క్లుప్తంగా

పీసీసీ అధ్యక్షుడికి సన్మానం



వర్ధన్నపేట: పీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టి బుధవారం నగరానికి వచ్చిన బొమ్మ మహేశ్‌కుమార్‌గౌడ్‌ను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, పీసీసీ లీగల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్‌రావు గజమాల, శాలువాలతో సన్మానించారు. నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి పీసీసీ అధ్యక్షుడితో చర్చించి సలహాలు, సూచనలు తీసుకుంటామని వారు తెలిపారు. కార్యక్రమంలో వర్ధన్నపేట కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇద్దరికి జరిమానా

గీసుకొండ: ఓ వ్యక్తి రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తుండగా ఇద్దరు వ్యక్తులు అతడిని అకారణంగా తిట్టి, కొట్టడంతో భారతీయ న్యాయ సంహిత చట్ట కింద కోర్టు జరిమానా విధించినట్లు స్థానిక సీఐ బాబూలాల్ తెలిపారు. గీసుకొండ మండలం కొనాయమాకుల గ్రామం వద్ద వరంగల్ నగరం క్రిస్టియన్ కాలనీకి చెందిన కుసుమ రమేశ్, గీసుకొండకు చెందిన కోల రమేశ్‌లు ఈ ఏడాది జూన్ 30న రోడ్డు వెంట వెళ్తున్న వ్యక్తిని తిట్టి కొట్టారు. బాధితుడి ఫిర్యాదు మేరకు విచారణ జరిపి వరంగల్ రెండో తరగతి కోర్టులో నిందితులను హాజరుపర్చగా ఒక్కొక్కరికి జడ్జి బుధవారం రూ. 5,500 చొప్పున జరిమానా విధించినట్లు సీఐ తెలిపారు.

ఆర్థికసాయం

రాయపర్తి: మండలంలోని మైలారం పరిధిలోని చక్రుతండాకు చెందిన గుగులోతు యాకన్న ప్రమాదంలో గాయపడగా విషయం తెలుసుకున్న ఎస్‌ఆర్‌ఆర్ ఇన్ఫ్రా సంస్థల అధినేత పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి ఫోన్‌లో బుధవారం పరామర్శించారు. ఎస్‌ఆర్‌ఆర్ ఫౌండేషన్ కార్యకర్తల ద్వారా రూ.4వేలు ఆర్థికసాయంగా అందించారు. గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేందర్‌నాయక్ రాథోడ్, అఖిల్, రవి, ఈశ్వర్, తండా పెద్దలు ఉన్నారు.

లడ్డూ ప్రసాదం అందజేత



నర్సంపేట: పట్టణంలో ఇండియన్స్ యూత్ అసోసియేషన్ వారు నిర్వహించిన గణపతి నవరాత్రి ఉత్సవాల్లో పూజలందుకున్న లడ్డూ ప్రసాదాన్ని బుధవారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి అందజేశారు. కార్యక్రమంలో ఇండియన్స్ యూత్ అసోసియేషన్ బాధ్యులు పాల్గొన్నారు.

మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్‌గా సునీత



ఖానాపురం : మండలంలోని బుధరావుపేట మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్‌గా పెర్క సునీత బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్‌గా పని చేసిన సధాకర్ బదిలీపై వెళ్లారు. అలాగే పాఠశాలలో పాత సి బ్బంది పూర్తిగా బదిలీ అయి ఇతర ప్రదేశాలకు వెళ్లారు. దీంతో పాఠశాలకు వివిధ ప్రాంతాల నుంచి నూతన ఉపాధ్యాయులు బదిలీపై ఇక్కడికి రాగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సునీత మాట్లాడుతూ వి ద్యార్థుల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.

టెస్కాబ్ చైర్మన్‌ను కలిసిన జన్ను నర్సయ్య



పర్వతగిరి: హనుమకొండ జిల్లా డీసీసీ బ్యాంకు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావును బుధవారం తెలంగాణ అంబేడ్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ జీవితచరిత్ర పుస్తకాన్ని అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు యాదగిరి, బాబు, సారయ్య, రవికుమార్, పాల్గొన్నారు.

ఏఓకు సన్మానం

నల్లబెల్లి: మండల వ్యవసాయాధికారి శశికాంత్‌ను నూతనంగా ఎన్నికైన ఫర్టిలైజర్, పెస్టిసైడ్స్, సీడ్స్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు కాసం మదన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు బుధవారం శాలువాతో సన్మానించారు. తొలుత మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. సన్మానించిన వారిలో అసోసియేషన్ మండల ప్రధాన కార్యదర్శి ఎండీ హైమద్, కోశాధికారి మామిండ్ల శ్రీనివాస్, వీరస్వామి, మహేష్, కృష్ణ, శ్రీనివాస్, కేదారి ఉన్నారు.